TIMES OF VARTHA (08-06-2025)a_nelgiri main pages (13-02).qxd 6/8/2025 8:06 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ ఆదివారం, 08 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 312 పేజీలు 08 వెల : 6/-





## అది ఈటల స్టాండ్..
# బీజేపీ స్టాండ్ కాదు

**కాళేశ్వరం అవినీతిపై ఆరోపణలకుపార్టీ కట్టుబడి ఉందని వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :
కాళేశ్వరం కమిషన్ ఎదుట ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన వివరణతో బీజేపీకి సంబంధం లేదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. కాళేశ్వరం కమిషన్ బీజేపీ వైఖరి ఏమిటని ఈటలను అడగలేదని స్పష్టం చేశారు. “ఈటల స్టాండ్.. బీజేపీ స్టాండ్ కాదు. ఆయన బీజేపీ ఎంపీగా అక్కడ హాజరుకాలేదు. బీఆర్ఎసలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో అదే చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి తనకు తెలిసినదేమిటో కమిషన్ ఎదుట చెప్పారు. తప్పు చేయలేదు కాబట్టి ధైర్యంగా విచారణకు వెళ్లారు” అని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చింది నిజమా? కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై తాము చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. కమిషన్‌ను కలుస్తామని, తమ వైఖరి చెబుతామని వెల్లడించారు. చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ బయటికి వచ్చి ప్రాజెక్టు ఎంతవరకు ఉపయోగకరమో చెప్పాలని సవాల్ చేశారు.

# మంత్రివర్గ విస్తరణకు ఓకే..

- నేడు రాజ్‌భవన్‌లో ప్రమాణం?
- బీసీ, ఎస్సీ, రెడ్డి సామాజిక తరగతికి ప్రాధాన్యం
- కీలక శాఖలను వదులుకోనున్న సీఎం
- మంత్రుల శాఖల మార్పులు తథ్యం



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం ఆమోదం తెలిపింది. దీంతో కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఫిక్స్ అయింది. ఆదివారం మధ్యాహ్నం 12.15 నిముషాలకు ముగ్గురు లేదా నలుగురికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతుంది. అయితే దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కానీ, గవర్నర్ కార్యాలయం కానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఏదైనా కారణాలతో ఈరోజు మంత్రివర్గ ప్రమాణస్వీకారం జరగకుంటే బుధవారం రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమం ఉంటుందని భావిస్తున్నారు. ఖాళీగా ఉన్న ఆరు మంత్రిపదవులను భర్తీ చేయకపోవడంతో అసమ్మతి పెరిగిన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణకు సీఎం ముహూర్తం ఖరారు చేసినట్టు సమాచారం. పోటీ ఎక్కువగా ఉన్న జిల్లాలను పక్కనపెట్టి తక్కువగా ఉన్న జిల్లాల నుంచి ముగ్గురు లేదా నలుగురిని మంత్రివర్గంలోకి తీసుకోనున్నారు. అందులో బీసీ, ఎస్సీ, రెడ్డి సామాజిక తరగతులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అందులో కూడా ఏ జిల్లాకు ప్రాతినిధ్యం లేదో అక్కడి నుంచి మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది.

### ప్రాతినిధ్యం లేని జిల్లాలకు ప్రాధాన్యత

ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు. అందులోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ లాంటి పెద్ద జిల్లా నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఖమ్మం నుంచి మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండ జిల్లా నుంచి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కరీంనగర్ నుంచి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వరంగల్ నుంచి కొండా సురేఖ, సీతక్కకు ప్రాతినిధ్యం లభించింది. అయితే సీఎంను మినహాయిస్తే మహబూబ్‌నగర్ నుంచి ఒకరే మంత్రి ఉండటంతో అక్కడి నుంచి బీసీ సామాజిక తరగతికి చెందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ పేరు బలంగా వినిపిస్తున్నది.

### శాఖల మార్పులు

ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రుల శాఖలను మార్చాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. దానితోపాటే తన వద్ద ఉన్న కీలక శాఖలను వదులుకుని ఇతరులకు అప్ప గించాలని యోచిస్తున్నారు. హోం, విద్యాశాఖ, మున్సిపల్, జీఏడీ, క్రీడలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమం తదితర శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. వాటిలో కొన్ని శాఖలను కొత్త మంత్రులకు అప్పగిం చనున్నారు. ప్రస్తుతం ఉన్న మంత్రుల

# కాంగ్రెస్ పాలనలో అన్నీ నిందలు, దందాలు, చందాలు

**బిఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు,**

**రాహుల్ గాంధీకి చందాలు.. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని**

**కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బిజెపి నేతలు దుష్ప్రచారం**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :
కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బిజెపి నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కెటిఆర్ సహా మాజీ మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, పార్టీ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలన్న తన విజ్ఞప్తి మేరకు హరీష్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తున్నారని తెలిపారు. తాము నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం చేశారని చేస్తే రాష్ట్రంలో ప్రస్తుతం నిందలు, దందాలు, చందాలు.. అనే విధానం కొనసాగుతోందని విమర్శించారు. బిఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని అని ఆరోపించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బిజెపి వాళ్లు అంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు అని, అందుకే పదేండ్ల కెసిఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసిందని తెలిపారు. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతీనీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కెసిఆర్ సర్కార్ నిరంతరం పనిచేసిందని చెప్పారు. గుజరాత్లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఎన్‌డిఎస్‌ఎ గానీ, మరో ఏజెన్సీ గానీ వెళ్లలేదని మండిపడ్డారు. 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు అని, బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేదని అగ్రహం వ్యక్తం చేశారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు నష్టం జరిగితే ఎన్‌డిఎస్‌ఎ రాలేదని, అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు అని విమర్శించారు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరని, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేరని పేర్కొన్నారు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే బిజెపి వాళ్లు రెండు రోజుల్లో ఎన్డీఎస్ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేసి ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారని అన్నారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ సంస్థ ఎన్డీఎస్ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పిందని చెప్పారు. ఆ రిపోర్టు చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని ఎల్ అండ్ టి సంస్థ చెప్పిందని పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించారని సిఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని ఆరోపించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై కెసిఆర్‌పై అభాండాలు వేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ పేరిట రేవంత్ ప్రభుత్వం నాటకాలాడుతోందని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజ్‌కు వెంటనే రిపేర్లు చేసి నీళ్లివ్వాలని తాము గతంలో కోరినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కెటిఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ –బిజెపి కలిసి తెలంగాణ రైతుల బొండిగె పిసికే కుట్ర చేస్తున్న నేపథ్యంలో జిల్లాల వరకూ వెళ్లి వాస్తవాలు చెబుతామని తెలిపారు. మేడిగడ్డ పిల్లర్లకు మరమ్మత్తు చేసి రైతులకు నీళ్ళు ఇచ్చే అవకాశం ఉన్నా.. కుంటిసాకులతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



# మేడిగడ్డ.. మంత్రివర్గ నిర్ణయమే

**వ్యాప్కోస్ నివేదిక, లైడార్ సర్వేలతోనే ఆ ప్రాంతం ఎంపిక..**

**ఉప సంఘంలో సభ్యులుగా ఈటల, తుమ్మల**

**ప్రాజెక్టు ద్వారా 20.33 లక్షల ఎకరాలకు నీరు.. 17లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ.. కాంగ్రెస్‌ది దుష్ప్రచారం**

**2 పిల్లర్లు కుంగితే ప్రాజెక్టే కూలినట్టుగా చిత్రీకరణ.. బీజేపీకి జేబు సంస్థగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ**

**మేడిగడ్డ కుంగుబాటుపై నా వద్ద కీలక డాక్యుమెంట్.. కాళేశ్వరంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో హరీశ్**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :
కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టాలన్నది అప్పటి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ (డబ్ల్యూఏపీసీవోఎస్) నివేదికలు, లైడార్ (ఎల్ఐడీఏఆర్) సర్వేలు, రిటైర్డ్ ఇంజినీర్లు, రాష్ట్ర ఇంజినీర్ల సలహాలు, సూచనల ఆధారంగానే బ్యారేజీ నిర్మాణానికి మేడిగడ్డను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిధులు, ప్రస్తుత స్థితి, ప్రయోజనాలపై ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ‘కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం– వాస్తవాలు’ పేరిట వివరణాత్మక గణాంకాలతో కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టారు. కేంద్ర జలవనరుల సంస్థ సూచనలకు అనుగుణంగా కీలక బ్యారేజీని ఎక్కడ నిర్మిస్తే.. అనువుగా ఉంటుందో చెప్పాలని వ్యాప్కోసను కోరుతూ అప్పటి ప్రభుత్వం జీవో జారీ చేసినట్లు తెలిపారు. వాళ్లు సర్వే చేసి మేడిగడ్డ వద్ద కడితే బాగుంటుందని నివేదిక ఇచ్చారని, ఆ నివేదికను స్టడీ చేసేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ, రిటైర్డ్ ఇంజినీర్లతో మరో కమిటీని కేసీఆర్ వేసినట్లు గుర్తుచేశారు. అందులో అప్పుడు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న తాను చైర్మన్‌గా, మరో మంత్రి ఈటల రాజేందర్‌తోపాటు గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా అనుభవం ఉన్న తుమ్మల సభ్యులుగా

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

ఆదివారం,
08-05-2025



## బడి బాటలో దివ్యాంగుల గుర్తింపు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బడి బాట కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులను గుర్తించడానికి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ కార్యదర్శి సిద్దయ్య తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ..ఈ నెల 9వ తేది సోమవారం ఉదయం 10గంటలకు బోధన్ పట్టణం మహాలక్ష్మి కల్యాణ మండపం లో దివ్యాంగుల గుర్తింపు కార్యక్రమం ఉంటుందన్నారు. మానసిక దివ్యాంగులు, ఆంధత్వం గల వారి గుర్తింపు కోసం ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ శిబిరంలో గుర్తించిన వారిని ప్రత్యేక పాఠశాలలో చదివించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.మానసిక, ఆంధత్వం గల పిల్లలకు ప్రత్యేక విద్యా బోధన ఉంటుందని అన్నారు.ఈ సమావేశం లో స్పెషల్ ఎడ్యుకేటర్ ఇంద్రాణి, ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## కర్మాజీవి పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరానికి చెందిన కవి ఇప్పకాయల సుదర్శన్ రచించిన కర్మజీవి కవితా సంపుటిని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆవిష్కరించారు.నగరంలోని మార్కండేయ కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజలను చైతన్య వంతుల్ని చేసేలా కవులు కవిత్వం రాయాలని సూచించారు. కర్మజీవి అనే కవితా సంకలనాన్ని తీసుకువచ్చి భారతీయ సాంస్కృతిక మూలాలను కవితామయం చేసిన ఇప్పకాయల సుదర్శన్ అభినందనీయులని ఆయన పేర్కొన్నారు. సమకాలీన అంశాలకు చిత్రిక పట్టేలా కవిత్వం రాసిన రచయిత సుదర్శన్ ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. కర్మజీవి ద్వారా ఇప్పకాయల సుదర్శన్ జీవితంలోని జీవనసారాన్ని మొత్తం పుస్తకరూపంలో తీసుకువచ్చారని అన్నారు.ఇందులో భాగంగా ప్రముఖ గాయకుడు సిర్ప లింగం ఆలపించిన సామాజిక గీతాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు గణపతి అశోక్ శర్మ, కాసర్ల నరేష్ రావు, వీపీ చందన్ రావ్, శ్రీమన్నారాయణ, నిజామాబాదు నగర పద్మశాలి సంఘం అద్యక్ష కార్యదర్శులు పెంట దత్తాద్రి, చౌటి భూమేశ్వర్, కోశాధికారి మోర సాయిలు,దత్తోపాసకులు ఇప్పకాయల హరిదాసు పాల్గొన్నారు.

## ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం కించపరిచింది

### ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చి వారిని నిండా ముంచింది

### వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ డీఏలు చెల్లించాలి

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం కించపరిచిందని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. శనివారం జగిత్యాలలో ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వారిని విస్మరించిందన్నారు. ఉద్యోగుల కు పెండింగ్ లో ఉన్న డీఏలు విడుదల చేస్తామని చెప్పి కేవలం ఒక్క డీఏ విదిల్చారని, ప్రభుత్వం తీరుపై ఉద్యోగులంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, బాధపడుతున్నారని అన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే నెరవేర్చాలని, పెండింగ్ డీఏలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

బక్రీద్ పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటులను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ప్రధానంగా నిజామాబాదు లోని శాంతి నగర్ ఈద్గా, బోధన్ లోని నర్సి రోడ్డు ఈద్గాలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీస్ అధికారులకు సూచించారు. నిజామాబాదు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, సిసిఆర్బి ఏసీపీ రవీందర్, సి.ఐ లు, ఎస్సైలు ఉన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచార యత్నం ఖండించిన : బీజేపీ




### మండల అధ్యక్షుడు కొండ గోపి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం జిల్లా, చింతకాని మండలం పరిధి లో గత కొన్ని రోజులుగా గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలోని మసీదులో సమావేశాలు జరుపుకుంటున్నారని ఈ సందర్భంగా వారి అవసరాల కోసం పాల తీసుకురావటం కోసం ఒక ఇంట్లోకి వెళ్లిన యువకుడు ఇంట్లో తల్లిదండ్రులు ఎవరు లేకపోవడంతో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం చేయడంతో ఆ బాలిక గట్టిగా కేకలు వేయగా చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామస్తులు వచ్చి ఆ దుండగుడికి దేహశుద్ధి చేశారు. వెంటనే పోలీసులకు అప్పజెప్పడం జరిగింది ఈ ఘటనపై బిజెపి మండల నాయకులు స్పందిస్తూ వైరా సిఐ సాగర్‌తో మాట్లాడారు, అత్యాచార యత్నానికి పాల్పడిన యువకుడికి తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు అనేకమంది తిరుగుతున్న ట్లుగా సమాచారం ఉందని గ్రామస్తులు తెలియజేశారని ఈ విషయాలను పరిశీలించాలని మరోసారి ఇలాంటి ఘటన చేయాలంటేనే భయపడేలా తగిన కఠిన కారాగార శిక్షలు విధించాలని, కొదమూరు , వందనం చింతకాని మండల పరిసర గ్రామాలలో ఇతర దేశాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి మసీదుల్లో మదర్సాల్లో మత ప్రచారాలు చేస్తూ, యువకులకు అసాంఘిక కార్యాకలాపాలు నేర్పిస్తూ దేశం మీద హిందూ మతంపై విద్వేషాలు రెచ్చగొడుతూ విధ్వంసకరమైన శక్తులుగా తయారు చేస్తున్నారని వారిని గుర్తించి వారిని తరిమి కొట్టాలని ఈ విషయాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు,జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకువెళ్లి తద్వారా భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి దృష్టికి,రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G. కిషన్ రెడ్డి దృష్టికి, మరియు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. ఈ గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నటువంటి వారి వివరాలను వారి ఆధార్ కార్డులను పరిశీలించాలని వారు స్థానికులు కాదని ఆ గ్రామస్తులు అందరూ చెప్తున్నారు అని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు, లేనియెడల భారతీయ జనతా పార్టీ తరపున బాలిక కుటుంబానికి న్యాయం జరిగేలా మేము పోరాడుతామని డిమాండ్ చేయడం జరిగింది.

## ఘనంగా బక్రీద్ పండగ...

### గ్రామాల్లో పండగ వాతావరణం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు, మహిళలు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈమేరకు బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఎడపల్లి మండల కేంద్రంతో పాటు జాన్కంపేట్,నెహ్రూనగర్,కుర్నపల్లి, ఏఆర్పీ గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు..మండలంలోని ఆయా గ్రామాల్లో మసీదులు,ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ఉదయాన్నే ప్రత్యేకంగా నూతన వస్త్రాలను ధరించి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని నమాజు నిర్వహించారు.అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.తమ పెద్దల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అలాగే పలువురు హిందూ సోదరులు ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ... ఇబ్రహీం ప్రవక్తను అల్లా తమ పవిత్ర గ్రంథమైన ఖురాన్ లో మీకు అత్యంత ప్రీతిపాత్రమైనది నాకు త్యాగం చేయమని కోరుతాడని దీంతో అత్యంత ఇష్టమైన తన కుమారుడు ఇస్మాయిల్ ను బలి ఇచ్చేందుకు ఇబ్రహీం సిద్ధపడి కత్తితో ఇస్మాయిల్ ను ఇబ్రహీం నరకగా అతడికి ఏమి జరగకపోగా అతని స్థానంలో మేక బలై ఉంటుందన్నారు.దీంతో ఆ రోజును బక్రీద్ పండగగా పేర్కొని ముస్లిం సోదరులు పండుగను ఘనంగా



నిర్వహిస్తామన్నారు.బలి సంస్మణార్థం మేక లేదా గొర్రెను బలి ఇచ్చి ఆ మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగాన్ని పేదలకు, రెండవ భాగాన్ని స్నేహితులకు బంధువులకు,మూడవ భాగాన్ని తాము తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎడపల్లి పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## టియుసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) రాష్ట్ర ప్రథమ మహాసభల వాల్ పోస్టర్లను (గోడప్రతుల) ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయుసీఐ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. అన్ని రకాల వస్తువుల ధరల పెరగడం, అందుకు అనుగుణంగా వేతనాలు పెరుగకపోవడంతో కార్మికుల జీవితాలు దుర్భరమవుతున్నాయన్నారు. అదే సమయంలో దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను రద్దుచేసే కుట్రలను కేంద్రప్రభుత్వం చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే కార్మిక అనుకూల చట్టాలను కుదించి, 4 లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నదన్నారు. మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. నరేందర్, ఎం. సుధాకర్ మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) తెలంగాణ రాష్ట్ర మహాసభలను నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జూన్ 21, 22 తేదీల్లో నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు ర్యాలీ బహిరంగ సభ 2వ రోజు ప్రతినిధుల సభ నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభలకు టీయుసీఐ జాతీయ నాయకులు, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న




సమస్యలను చర్చిస్తామని, గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాల రూపకల్పన చేసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయుసీఐ జిల్లా ఉపాధ్యక్షులు డి. రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్, జిల్లా నాయకులు సాయన్న, కిరణ్, నాయకులు చరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్‌పల్లిలో బడి బాట..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఊట్ పల్లి గ్రామంలోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఉపాధ్యాయులు ఎంబెల్లి శంకర్ కోరారు.శనివారం బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామం లో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎంబెల్లి శంకర్ ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించే విధంగా అవగాహన కలిపించారు. ప్రభుత్వ పాఠశాలలు భవిష్యత్తు అభివృద్ధి ఫలాలకు మూలమని, కాబట్టి ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసుకుని తద్వారా సామాజిక అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా బడి బాటలో సుమారు 12 మంది విద్యార్థులు అందా పూర్ ఉన్నత పాఠశాల,ఉట్ పల్లి ప్రాథమిక పాఠశాలలో చేరినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరేష్,ఉమారాద ,సంతోషి ,అందా పూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,సుజాత,రవి,ప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి : డీఈఓ అశోక్..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని జిల్లా విద్యా శాఖధికారి అశోక్ పేర్కొన్నారు.శనివారం ఎడపల్లి మండలం ఏఆర్పిక్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాల యొక్క బడిబాట కరపత్రంను జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచుతూ దానికి అను గుణంగా అందరికీ గుణాత్మకమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాలని, విద్యార్థికి నిజజీవితంలో ఉపయోగపడే విధంగా విద్యార్థులకు బోధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్, ఉపాధ్యాయలు ఉన్నారు.

TIMES OF VARTHA (08-06-2025)a_nelgiri main pages (13-02).qxd 6/8/2025 8:06 AM Page 3



## టియుసిఐ రాష్ట్ర మహాసభల కరపత్రాల ఆవిష్కరణ..



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) రాష్ట్ర ప్రథమ మహాసభల కరపత్రాలను నందిపేట్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా నాయకులు పాశం సాయన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అన్ని రకాల వస్తువుల ధరల పెరగడం, అందుకు అనుగుణంగా వేతనాలు పెరుగకపోవడంతో కార్మికుల జీవితాలు దుర్భరమవుతున్నాయన్నారు. అదే సమయంలో దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను రద్దుచేసే కుట్రలను కేంద్రప్రభుత్వం చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే కార్మిక అనుకూల చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నదన్నారు. మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) తెలంగాణ రాష్ట్ర మహాసభలను నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జూన్ 21, 22 తేదీల్లో నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు ర్యాలీ, బహిరంగ సభ, 2వ రోజు ప్రతినిధుల సభ నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభలకు టీయుసీఐ జాతీయ నాయకులు, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చిస్తామని, గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాల రూపకల్పన చేసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు మౌనిక, లహరి, కవిత, రాణి, దేవకి, శోభ, ముత్తమ్మ, వసంత, మానస, గౌర,సాయమ్మ, సునీత, లత, సవీత, మంజుల, చిన్నక్, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టిమేషన్లు పెంచేందుకే హడావిడిగా శంకుస్థాపన

**వర్షాకాలం వస్తున్న సమయంలో శంకుస్థాపనలు చేయటం ఏంటి**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



వర్షాకాలం సంభవిస్తున్న సమయంలో హడావిడిగా అలుగు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయడంలో అంతర్యం ఏమిటని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రశ్నించారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జలగం వెంగళరావు ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాల క్రితం భారీ వర్షాలకు అలుగు పూర్తిగా కొట్టుకుపోవడంతో అధికారికంగా 2500 ఎకరాలు పరోక్షంగా మరో 1500 ఎకరాలకు సాగునీరు అంధకా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. ఇదే విషయంపై సిపిఎం పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో అనేకమార్లు ఆందోళనలు చేపట్టడం జరిగిందన్నారు. కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి 33.55 కోట్లు నిధులు మంజూరు చేయడం స్వాగతి స్తున్నామన్నారు. కానీ వర్షాలు ప్రారంభమయ్యే సమయంలో హడావిడిగా కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పనులు ప్రారంభమయ్యాక భారీ వర్షాలు వచ్చి నిర్మాణ పనులు కొట్టుకుపోతే పరిస్థితి ఏంటన్నారు. ఇదే వంకతో తిరిగి ప్రాజెక్టు వ్యయం (ఎస్టిమేషన్లు) పెంచే ప్రయత్నం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అలుగు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో అధికారులు దగ్గరుండి పనులు పూర్తయ్యేలా చేయాలన్నారు. అంతేకానీ కాంట్రాక్టర్లను బాగు చేసేందుకు ప్రయత్నిస్తే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. పనులను వేగవంతం చేసి అలుగునిర్మాణం పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.. రైతు సంఘం జిల్లా కార్యదర్శి, జిల్లా రైతు సహాయక కార్యదర్శి కునుసోత్ దర్మా, జిల్లా కమిటీ సభ్యులు కే తిరుపతిరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు చల్లపల్లి రాజా, పెద్దిని వేణు, రైతులు ప్రతాప్, కంభంపాటి కాంతారావు, రాయి రాజా, దాసరి సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్-ఉల్-అధా వేడుకలు

**- ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు**

టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ



త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లింలు శనివారం (ఈద్-ఉల్-అధా) ను ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రవక్తల అచంచలమైన దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుంది. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ ఇస్తుంది. కాగా బక్రీద్ సందర్భంగా మండల కేంద్రంలోని చంద్రుగొండ, తిప్పనపల్లి, మహమ్మద్ నగర్ గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థన అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం దేవుడు పేరు మీద మేకలను కుర్బానీ ఇచ్చి మూడు భాగాలుగా విభజించి ఒకటి పేదలకు, రెండవది బంధువులకు, పంపిణీ చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

న్యాయమైన ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల కోరికలను చటంలో పరిష్కరించటంలో ప్రభుత్వం చొరవ చూపించాలని ఆ వర్గం సంతోషంగా ఉంటేనే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అమలుకు అవకాశాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ అలుగుబిల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక డి ఎ ఇప్పుడు ప్రకటించి మరొక డి ఏ ను పది నెలల తర్వాత చెల్లిస్తామని చెప్పటం సరైంది కాదని, అదేవిధంగా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సంబంధించి ఉద్యోగుల కంట్రిబ్యూషన్ తో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను ముందుగా బదిలీ చేయాలని, అప్పుడు మాత్రమే ఈ పథకం పక్కాగా అమలు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. పి ఆర్ సి గురించి మాట మాత్రం కూడా చర్చించకపోవడం సరైనది కాదని ఆయన అన్నారు. రిటైర్డ్ ఉద్యోగు లు సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనాలని సమాజంలో ఉన్న రుగ్మతలకు వ్యతిరేకంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడులను ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్ట పరచాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారంలో భాగంగా ఆయన నిజామాబాద్ కు వచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవిల్ నారాయణ, జిల్లా నాయకులు హమీదుద్దీన్, సాంబశివరావు, సిర్ప లింగయ్య, రాధా కిషన్, బాబా గౌడ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ బడిబాట..!

**బడి బాట కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

జిల్లాలో లిబడిబాట కార్యక్రమంలి అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లిమహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్.బి) శ్రీ లెనిన్ వత్సల్ టొప్పో లివివేకానంద విగ్రహం వద్ద బడిబాట ర్యాలీ జెండా ఊపిలి ప్రారంభించారు.బడి బాట ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు. విద్యాశాఖ నిర్వహించిన ఈ ర్యాలీ విద్యాభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రతిబింబించింది. లిలిమదర్ థెరిస్సా సెంటర్ వద్ద విద్యార్థులు మరియు అధికారులు కలిసి మానవహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం లిలిప్రొఫెసర్ జయశంకర్ బడి బాట సంకల్పంతో ప్రతిజ్ఞ చేయించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, “ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అనే సందేశాన్ని ఈ బడిబాట కార్యక్రమం ఇవ్వాలి”అని తెలిపినారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా విద్యాధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను తెలుపుతూ బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని,ప్రభుత్వ బడి అంటే అమ్మ ఒడి అని, ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులు ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ వాతావరణం లో విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో ముందు ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, %అశీవఎశీశీఎం, బఅఅటశీతీఎ% లతో పాటు నాణ్యమైన, గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు .ెలంగాణ సంస్కృతిక సారధి బృందం సభ్యులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన సౌకర్యాల గురించి వివరంగా పాటల ద్వారా పిల్లలను తల్లిదండ్రులను చైతన్యపరిచారు,ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, శ్రీరాములు, మెప్మా బృందం, సర్కిల్ ఇన్స్పెక్టర్, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్,ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఇతర అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని బడిబాట ర్యాలీని విజయవంతం చేశారు.

## అంబంలో లీకేజీతో భగీరథ నీళ్లు మోరిపాలు...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రతి ఇంటికి మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. దీనికోసం వేలకోట్లు రూపాయాలను వెచ్చించింది. ప్రజల కోసం ఇంత ఖర్చు చేసిన సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృధాగా మారుతుంది.నీటికోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వాలు పథకాలకు శ్రీకారం చుడుతుంటే క్షేత్ర స్థాయిలో మాత్రం వీటి ఫలితాలు ఆశాజనకంగా లేకుండా పోతున్నాయి. గత మూడు రోజులుగా మిషన్ భగీరథ వాల్వ్ దగ్గర పైప్ పగిలి నీరు వృధాగా పోతూ రోడ్డుపై పారుతున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారని ఎడపల్లి మండలంలోని అంబం (వై) గ్రామ వాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు. మూడు రోజుల క్రితం మిషన్ భగీరథ వాల్వ్ సంపులో నుండి నీరు మొత్తం లీకేజై గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు అందక నానా తంటాలు పడుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోయారు.ఈ పైప్ లైన్ ద్వారా అంబం, దుబ్బాతండా,ఏఆర్పీక్యాంపు గ్రామాలకు భగీరథ నీరు సరఫరా అవుతుందని లీకేజి వల్ల సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వారు ఆరోపించారు. మిషన్ భగీరథ అధికారులకు గ్రామస్తులు తెలియజేసినా పట్టించుకునే వారు కరువయ్యారని అంబం గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## టిఎన్జీవో ఆధ్వర్యంలో చంద్రమౌళికి ఘన నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని జన్నారం మండలం ఇందనపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల మరణించిన ఎర్రోజుల చంద్రమౌళి కి టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం జగిత్యాలలో నిర్వహించిన చంద్రమౌళి దశదిన కర్మ కార్యక్రమానికి వారు హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరుచాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం చంద్రమౌళి కుటుంబ సభ్యులు పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చంద్రమౌళి కుటుంబ సభ్యులకు యూనియన్ పరంగా, ప్రభుత్వ పరంగా కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, సంఘం కేంద్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, తెలంగాణ పంచాయతీ కార్యదర్శులు సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు సందిల బలరాం, జాయింట్ కార్యదర్శి సత్యనారాయణ, టీపిఎస్ఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పూదరి నరేందర్, టిఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, సభ్యులు దివాకర్ లు పాల్గొన్నారు.

## బిజెపి భీమారం మండల కార్యవర్గ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో భీమారం మండల బిజెపి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమారం మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్ అధ్యక్షత వహించగా, కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల ప్రభారీ కాసెట్టి నాగేశ్వర్ రావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా భీమారం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. భీమారం మండల నూతన ఉపాధ్యక్షులుగా కొమ్ము దుషాంత్ యాదవ్, సెగ్గం మల్లేష్, దుర్గం కత్తెరసాల, ఆకుదారి శంకర్, ప్రధాన కార్యదర్శులుగా మాడెం శ్రీనివాస్, వేల్పుల రాజేష్ యాదవ్, కార్యదర్శులుగా తాటి సమ్మగౌడ్, కే సుధాకర్ రెడ్డి, ఏ శ్యామల, కే మదునక్క, కోశాధికారిగా ఏ కొమురయ్య లు నియమిస్తూ, వారికి పత్రాలు అందజేశారు. అనంతరం భీమారం మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్ మాట్లాడుతూ, మండలంలోని ప్రజల ప్రధాన సమస్యలపై బిజెపి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు గాలిపెల్లి నాగభూషణ్, ఆవిడపు సురేష్, కొమ్ము కుమార్ యాదవ్, ఏల్పుల సతీష్, దుర్గం జనార్ధన్, మంతెన సుధాకర్, దోమల బాపు, మేడి విజయ, స్వరూపా లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (08-06-2025)a_nelgiri main pages (13-02).qxd 6/8/2025 8:06 AM Page 4



# ఎడపల్లి మండలంలో ఎమ్మెల్సీ కవిత పర్యటన...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





బిఆరెస్ ఎమ్మెల్సీకే కవిత శనివారం ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఎడపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ కవిత పలువురు బిఆరెస్ కార్యకర్తల ఇళ్లకు వెళ్ళివారిని పలకరించారు. కుర్నాపల్లి గ్రామంలో బిఆరెస్ నాయకులు, మాజీ సర్పంచ్ సావిత్రి రవీందర్ గౌడ్ ఇంటికి వెళ్లిన కవిత సావిత్రి రవీందర్ గౌడ్ మనుమరాలును ఎత్తుకొని ఆశీర్వదించారు. అలాగే గ్రామ ముస్లిం సోదరులు ఎమ్మెల్సీ కవితకు తేనేటి విందును ఇచ్చారు. ఈమేరకు వారికి బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం బాపూనగర్ గ్రామానికి చెందిన తెలంగాణా జాగృతి నాయకుడు నగునూరి రంజిత్ కుమార్ వివాహం ఇటీవల జరగగా ఆయన ఇంటికి వెళ్ళి నూతన వధూవరులను సైతం ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కవితను శాలు వాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... తెలంగాణా అంటే గంగా జమున తహజీబ్ లా హిందూ ముస్లిం లసామజిక సామరస్యమని అన్నారు.బక్రీద్ అంటే కుర్బానీ అని ప్రతీ ఒక్కరూ సాటివానికి తోడ్పాటు అందించాలని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణాలోని ముస్లిం సోదరులకు, మహిళలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్సీ కవిత వెంట మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, మాజీ సర్పంచ్ లతా శ్రీ, శేఖర్ రాజు, ఇస్తారి, సురేష్ గౌడ్, అల్తాఫ్, శ్రీధర్ గౌడ్, బిఆరెస్ నాయకులు, జాగృతి నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

## బిజెపి పట్టణ కమిటీ నియామకం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

భారతీయ జనతా పార్టీ(బిజెపి) పట్టణ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ తెలిపారు. పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో శనివారం బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పడి నరేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ఇంచార్జ్ దేవరనేని సంజీవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీని నియమించారు. పట్టణ ప్రధాన కార్యదర్శులుగా రంగు శ్రీనివాస్, కర్రావుల వినయ్, ఉపాధ్యక్షులుగా శనిగరం శ్రీనివాస్, రాజేందర్, ఓదెలు, తిరుపతి, కోశాధికారిగా సంతోష్, కార్యదర్శులుగా సరోజ, రాజేంద్రప్రసాద్, సత్యం బాబు, పార్వతీ లను నియమిస్తూ, వారికి నియాక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు డివి దీక్షితులు, నాయకులు రొడ్డ మోహన్, భూపతి లు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ఏరియాలో ప్రభుత్వ నిషేధిత గుడుంబా ను పట్టుకోవడం జరిగిందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు.ఫిల్టర్ బెడ్ ఏరియాలో గుడుంబా అమ్ముతున్నారనే విశ్వసినీయ సమాచారం మేరకు పట్టణ ఏఎస్ఐ మల్లేష్‌తో కలిసి ఫిల్టర్ బెడ్ ఏరియాలోని బానోతు కమల అనే మహిళ ఇంటి పరిసరాల్లో తనిఖీలు నిర్వహించగా,సుమారు 6 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబా లభ్యమయిందన్నారు. దానిని పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హత గల ఏజెన్సీల నుండి దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు డాక్టర్ ఎం కోటేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ వైద్య విధాన పరిషత్, జిల్లా ప్రధాన పర్యవేక్షణ అధికారి పరిధిలోని లక్షెట్టిపేట లో గల సామాజిక ఆసుపత్రిలో మెడికల్ ఎక్విప్మెంట్ సమకూర్చేందుకు డిపిసి ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు డాక్టర్ ఎం కోటేశ్వర్ శనివారం ప్రకటనలో తెలిపారు. వివరాలు జిల్లా అధికారిక వెబ్ సైట్ లో పొందుపరచడం జరిగిందన్నారు. ఆసక్తి, అర్హత గల ఏజెన్సీల ప్రతినిధులు జూన్ 13న జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్- 24 లో గల జిల్లా ప్రధాన ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ ప్రకటనను రద్దు చేసేందుకు,వాయిదా వేసేందుకు కమిటీకి పూర్తి అధికారాలు ఉంటాయన్నారు.

## గర్మిళ్ల జోనల్ బిజెపి కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల నగర కార్పొరేషన్ గర్మిళ్ల జోనల్ బిజెపి పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని బిజెపి మంచిర్యాల పట్టణ ఇంచార్జ్ ఎనగందుల కృష్ణమూర్తి తెలిపారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని శిక్ష మందిర్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ, బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్, నాయకుడు వెరబెల్లి రఘునాథ్ ల ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో గర్మిళ్ల జోనల్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల పట్టణం మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ గా ఏర్పడి, నస్పూర్, హాజీపూర్ మండలంలోని కొన్ని గ్రామాలను చేర్చడం జరిగిందని, మంచిర్యాల కార్పొరేషన్ ఏర్పడిన సందర్భంగా బిజెపి పార్టీ కార్పొరేషన్ ను నాలుగు జోనల్ లుగా విభజించి, ఒక జోనల్ ను గర్మిళ్ల జోనల్ గా ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. గర్మిళ్ల జోనల్ కు బిజెపి పార్టీ అధ్యక్షునిగా అమిరిశెట్టి రాజ్ కుమార్, జోనల్ ప్రధాన కార్యదర్శులుగా నేరేడుకొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ లను నియమించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 35 మందితో కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, ఆకుల అశోక్ వర్ధన్, నాగేశ్వరరావు, గడ్డం స్వామి రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ నాయకులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన బోర్లం గ్రామం నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్స్వాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో బక్రీద్ పర్వదినంపండుగ సందర్భంగా గ్రామ మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ జలీల్, కుటుంబ సభ్యులు సయ్యద్ ఇమ్రాన్ ,సయ్యద్ మెహరాజ్, సోహెల్, జామ మసీద్ కమిటీ సదర్ సయ్యద్అయ్యుబ్ లను ఆత్మీయంగా కలిసి వారి నివాసంలో శనివారం బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపిన బోర్లం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు జోగోళ్ళ మోహన్, మాజీ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు డాక్టర్ సాయిలు, చందు జోగోళ్ళ ఆనంద్, శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణం, మండలంలో ముస్లింలు శనివారం బక్రీద్ పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. బక్రీద్ పండుగ పర్వదినాన పట్టణంలోని ఈద్గాలో నిర్వహించే ప్రత్యేక ప్రార్ధనలకు మజీద్ కమిటీ ఏర్పాట్లు చేయకపోవడం వల్ల స్థానిక మజీద్ లలో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కొన్ని ప్రత్యేక పరిస్థితులను మినహాయించి ప్రతి సంవత్సరం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తూ ఉండగా, ఈ సంవత్సరం ప్రార్ధనల కొరకు ఏర్పాట్లు చేయకపోవడంతో చాలామంది ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు వచ్చి, అక్కడ ఏమి లేకపోవడంతో వెను తిరిగి వెళ్లారు. పట్టణంలోని అ్రస మజీద్ లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ ముస్లీంలకు ఎంతో ప్రత్యేకమైందని త్యాగానికి, సేవకి ప్రతీకగా ముస్లింలు జరుపుకునే పండుగ పవిత్రమైన పండుగల్లో ఒకటని తెలిపారు. బక్రీద్ పండుగనే ఖుర్బానీ పండుగ, ఈద్ అల్-అధా అని సైతం పిలుస్తారన్నారు. రంజాన్ పండుగ తర్వాత వచ్చే ఇస్లామిక్ క్యాలెండర్ లో ముఖ్యమైన నెలల్లో ఈ నెల ఒకటని తెలిపారు. ప్రవక్త ఇబ్రహీం ఖలీలుల్లా కు ఒక్క రోజు నిద్రలో వచ్చిన కలలో అల్లాహ్ ఇబ్రహీం ఖలీలుల్లాను అత్యంత ప్రతీకరమైనది తనకు సమర్పించమని ఆదేశించడంతో, ఇబ్రహీం ఖలీలుల్లా అత్యంత భక్తి శ్రద్ధలతో, విశ్వాసంతో తన కుమారుడిని అల్లాహ్ కు సమర్పించేందుకు సిద్దపడ్డగా, ఇబ్రహీం ఖలీలుల్లా విశ్వానికి మెచ్చిన అల్లాహ్ అతని కుమారుడికి బదులుగా ఒక్క గొర్రె ను తనకు సమర్పించి, దాని మాంసాన్ని పేదలకు పంచమని ఆదేశించాడని, ఇబ్రహీం ఖలీలుల్లా భక్తికి, త్యాగానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగ స్ఫూర్తికి, అత్యున్నత భక్తికి ప్రతీక అని, ఇస్లాంలో బక్రీద్ పండగకు ప్రత్యేక స్థానం ఉందని, పేదలకు సహాయం చేసే స్ఫూర్తిని బక్రీద్ పండుగ సూచిస్తుందని వివరించారు. భక్తి, త్యాగాలకు ప్రతీకగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని, తమకు కలిగిన దాంట్లో నుంచి ఇతరులకు పంచి పెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిసిగిస్తుందని తెలిపారు. శాంతి, సహనం, దయ, కరుణ, ప్రేమ, ఐకమత్యం, మానవత్వానికి బక్రీద్ పండుగ ప్రతీక అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణంలోని అ్రస మజీద్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

# నేరల్ తాండా పాఠశాలలో అసంపూర్తి భవన నిర్మాణం!

## విద్యార్థుల కష్టాలు, అధికారుల నిర్లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలంలోని నేరల్ తాండాలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు గత సంవత్సరం కాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల భవన నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోవడంతో, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో సరైన మౌలిక సదుపాయాలు లేక అవస్థలు పడుతున్నారు. అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ సమస్యపై రమేష్, మేఘరాజ్ మరియు వారి మిత్ర బృందం శుక్రవారం నేరల్ తాండా పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు ప్రస్తుతం నేలపై కూర్చుని చదువుకోవాల్సి వస్తోంది. దీనికి ప్రత్యామ్నాయంగా, పాఠశాలలో సిమెంట్ ఫ్లోరింగ్ వేయడానికి రూ. 50,000 ఖర్చవుతుందని అంచనా వేశారు. అయితే, పాఠశాల భవన నిర్మాణం పూర్తయ్యాక ఈ తాత్కాలిక ఏర్పాట్లు నిరుపయోగంగా మారతాయి.దీనికి బదులుగా, మూడు తరగతి గదులకు అవసరమైన 24 ఇనుప డెస్క్ బెంచీలను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఒక్కో డెస్క్ బెంచీ ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం రూ. 2,000 ఉంటుంది. దీనికి మొత్తం రూ. 48,000 నుండి రూ. 50,000 వరకు విరాళాలు అవసరమవుతాయి. రూ. 50,000 కంటే ఎక్కువ విరాళాలు వస్తే, బ్లాక్ బోర్డులు వంటి ఇతర పనులు కూడా చేపట్టాలని బృందం నిర్ణయించింది.ఒకవేళ రూ. 80,000 పైగా విరాళాలు సేకరించగలిగితే, పైన పేర్కొన్న పనులతో పాటు వంటగది కోసం ప్రత్యేకంగా రేకుల షెడ్డును కూడా నిర్మించాలని ప్రణాళిక వేసుకున్నారు. పాఠశాల అధికారులు విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని, తక్షణమే ఈ సమస్యపై దృష్టి సారించాలని గ్రామస్తులు, డిమాండ్ చేస్తున్నారు.

## శివాజీ మహారాజ్ జయంతి ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటించాలని కోరుతూ సైకిల్ యాత్ర



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గవర్నమెంట్ హాలీడే ఇవ్వాలని కోరుతూ సైకిల్ యాత్ర నారాయణఖేడ్ నుండి బయలుదేరి కేదార్నాథ్ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గవర్నమెంట్ హాలీడే ఇవ్వాలని కోరుతూ సైకిల్ పై యాత్ర చేస్తున్న రాము నీ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైషయ్య వారి సభ్యులతో కలసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, సంగం సభ్యులు సక్కి సురేష్, బాలరాజ్ ,సుదర్శన్, తదితరులు, పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బక్రీద్ పండగ సందర్భంగా బాన్సువాడ పట్టణ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలిపిన పోచారం.ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గంగాధర్ ,అలీబిన్అబ్దుల్లా ,అంజి రెడ్డి , మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేఖ్ ,ఎజాజ్ ప్రజాప్రతినిధులు,,ముస్లిం సోదరులు ,పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
08-05-2025


# రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త-ముదిగొండ

ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మోదీ ప్రభుత్వం పై దేశం వ్యాప్తంగా ప్రజలు గట్టిగా స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ గారిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,కాంగ్రెస్ పార్టీ దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం "జై బాపు,జై భీమ్,జై సంవిధాన్" నినాదంతో ముందడుగు వేస్తోందని తెలిపారు..గత పదేళ్లుగా రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని,దీని పై దేశ ప్రజలు ఒకటిగా నిలబడి పోరాడాలన్నారు..అన్నివిధాలా మధిర నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వల్లనే సాధ్యం.సంక్షేమం లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గన్ని ముందంజలో ఉంచ్చారు. ఇంత అభివృద్ధి కార్యక్రమలను కార్యకర్తలు,




నాయకులు ప్రజల్లో కి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రలో పేదల కోసం పనిచేసిన పార్టీ ఇందిరమ్మ కుటుంబం, కాంగ్రెస్ పార్టీనే. పార్టీ నిర్మాణం,బలోపేతం అనేది భవిష్యత్ కార్యాచరణ కు చాలా అవసరం. పార్టీ ఆదేశాలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వ వ్యతిరేకంగా విధానాలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,జోన్ ఇంచార్జ్ కందిమళ్ళ వీరబాబు,సామినేని వెంకటయ్య, పసుపులేటి దేవేందర్, చెరుకుపల్లి రాంబాబు,రఘూన్సీ,వినోద్,మీగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం...

### వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని పేట్ సంగంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మే నెల మొదటి రోజు నుండి జూన్ ఆరు వరకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం శనివారం ఉదయం మిగిసినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు వాలీబాల్ కోచ్ లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు,ప్రతి రోజు ఉదయం సాయంత్రం వాలీబాల్,కబడ్డి క్రీడల్లో మెలుకువలు నేర్పించినట్లు ఆయన సూచించారు,మండలంలోని బిర్మల్ తండ,గుజ్జుల్,బానాపూర్,మతు సంగం,పెట్ సంగం గుడివెనక తండ నుండి విద్యార్థులు క్రీడా శిక్షణ పొందారు. బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లో సంవత్సరం మొత్తం శిక్షణ శిబిరం కొనసాగుతుందని ఆయన సూచించారు...

## భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక 'బక్రీద్'

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని బీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి విద్యార్థి విభాగం నాయకులు ఎర్రవట్టి సాయిబాబా పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు . భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని కోరుతున్నాను. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు బాన్స్ వాడ ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

## గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఫతేనగర్ బ్రిడ్జి ఘటన

### పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జిని మరమ్మతులు చేయలేక పోయింది.. : కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్రాంతి ముదిరాజ్



టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసి ఫతేనగర్ బ్రిడ్జ్ నిర్మాణం చేయలేక పోయారని ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి క్రాంతి ముదిరాజ్ ఆరోపించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ అధికారంలో ఉండి పదేళ్లు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సతీష్ గౌడ్ శిథిలావస్థకు చేరిన బ్రిడ్జ్ నిర్మాణం చేయలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు అవుతుందని, సవత్సరాలు గడిచినా చేయలేని పని తక్షణమే నిర్మించాలని, గడిచిన పదేళ్లలో బ్రిడ్జ్ నిర్మాణం చేయలేక పోయారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం తప్ప ఏమీచేయలేక పోయాయని, బీఆర్ఎస్ నాయకుల తీరు ప్రజలు కేసీఆర్ ను నమ్మే పరిస్థితిలో లేరని గమనించాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఫతేనగర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టి ఈ సమస్య గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాహన దారులకు ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పిస్తామని క్రాంతి ముదిరాజ్ హామీ ఇచ్చారు...

## ఘనంగా బక్రీద్ వేడుకలు

టైమ్స్ అఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకు న్నారు. ముస్లిం పెద్దలు, యువకులు ఈద్గా వద్దకు చేరుకొని సామూహిక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు ఎండి హైమద్ మాట్లాడుతూ.. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే అతిపెద్ద పండుగలలో ఒకటి రంజాన్ రెండవది బక్రీద్ అన్నారు. త్యాగాల ద్వారా వచ్చిన ప్రయోజ నాలు ప్రజలకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్ధకత అని బక్రీద్ బోధిస్తుందన్నారు. సకల మత విశ్వాసాలను సాంప్రదాయాలను గౌరవిస్తూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతిక అని పేర్కొన్నారు. కుల మతాల కతీతంగా నాయకులు, అధికారులు, బంధుమిత్రులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు

## ఘనంగా బక్రీద్ వేడుకలు

టైమ్స్ అఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం పెద్దలు, యువకులు ఈద్గా వద్దకు చేరుకొని సామూహిక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే అతిపెద్ద పండుగలలో ఒకటి రంజాన్ రెండవది బక్రీద్ అన్నారు. త్యాగాల ద్వారా వచ్చిన ప్రయోజనాలు ప్రజలకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్ధకత అని బక్రీద్ బోధిస్తుందన్నారు. సకల మత విశ్వాసాలను సాంప్రదాయాలను గౌరవిస్తూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతిక అని పేర్కొన్నారు. కుల మతాల కతీతంగా నాయకులు, అధికారులు, బంధుమిత్రులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.



## నవా చేస్తున్న ముస్లింలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

త్యాగం,కరుణ,సహనానికి ప్రతీకైన బక్రీద్ పర్వదిన సందర్భంగా నాగులవంచ మసీద్ లో నవా (ప్రార్ధన) చేస్తున్న ముస్లింలు.

## మంచినీటి ట్యాంకులలో బ్లీచింగ్ .



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో గ్రామ కార్యదర్శి బి . చిరంజీవి ఆధ్వర్యంలో చిరంజీవి ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ తో శుభ్రపరిచినారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ పరిశుభ్రమైన నీటిని తాగాలని , పైపుల లీకేజ్ వలన మంచి నీరు ఎక్కడైనా అపరిశుభ్రమైతే వెంటనే తనకి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగిలిగొండ గ్రామానికి చెందిన ఆదూరి.సుకన్యకి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణ మూర్తి నాయుడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మంజూరైన చెక్కును 60 వేల రూపాయలు మంజూరు చేసినారు . కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ ,మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ,మదిని లక్ష్మయ్య, పంది మురళీకృష్ణ ,ఎస్ కే భాష చాట్ల కృష్ణ, మామిళ్ళ వెంకటరత్నం, ఆదూరి.ఆరోగ్యం పాల్గొని ఈ చెక్కును పంపిణీ చేసినారు .ఈ చెక్కు లబ్ధిదారు సుకన్య మాట్లాడుతూభట్టి విక్రమార్కకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినారు.

## గ్రామ కార్యదర్శి హత్య?....

### పిట్లం మండలం చిన్న కొడప్ గల్ లో ఘటన....

### రెడ్డి చెరువులో మృతదేహం లభ్యం....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



గ్రామ కార్యదర్శి హత్యకు గురయ్యాడు. పిట్లం మండలం చిన్న కొడపగల్ గ్రామ పంచాయతీ కార్య దర్శిగా కృష్ణ(35)గా పని చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం కృష్ణ అదృశ్యమయ్యాడు. శనివారం ఉదయం చిన్నకొడప్గల్ రెడ్డి చెరువులో కృష్ణ మృతదేహం లభ్యమైంది.కృష్ణ తలపై గాయాలు ఉండడంతో విచారణ చేపట్టారు. ఘటన స్థలాన్ని బాన్సువాడ డీఎస్పీ సంబంధిత అధికారులు పరిశీలించారు. పిట్లం మండలం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.మృతుడి కృష్ణ ది పోతిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని జగదాంబ తండా వాసి అని తెలిసింది.

## అనుమానాస్పద స్థితిలో పంచాయతీ కార్యదర్శి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండలంలోని చిన్న కొడపగల్ గ్రామపంచాయతీ లో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కృష్ణ శనివారం రోజున ఉదయం చిన్న కొడపగల్ లోని రెడ్డి చెరువులో అనుమానాస్పద స్థితిలో చనిపోయి శవమై తేలాడు . విషయం తెలుసుకున్న డీఎస్పీ విఠల్ రెడ్డి, సిఐ రాజేష్ ఘటన స్థలానికి చేరుకున్నారు . కృష్ణ తలపై గాయాలు ఉండగా అతనిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని కృష్ణ తల్లి మేరీ బాయి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## గౌడ్ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త -ముదిగొండ



గౌడ్ సామాజికాభివృద్ధికి మరొక మైలురాయిగా నిలిచే గౌడ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరగనున్న సందర్భంగా, రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్య అతిథిగా హైదరాబాద్ లో వారి అధికారిక నివాసంలో ఆహ్వానించారు. ఈ ఆహ్వానం పత్రికను గోపా గౌరవ అధ్యక్షులు కేసగాని రాజశేఖర్ గౌడ్ మరియు జిల్లా గౌడ సంఘం ప్రముఖ నాయకులు వట్టికూటి సైదులు గౌడ్ లు స్వయంగా మంత్రి అధికార నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో గౌడ్ కమ్యూనిటీ హాల్ ప్రాముఖ్యత, గౌడ్ కుల విశిష్టత, యువత సాంఘిక బలకేంద్రంగా మారే అవసరం గురించి వివరించారు. శ్రీనివాస్ రెడ్డి, గౌడ సామాజిక రంగం తమకు రాజకీయంగా, సాంఘికంగా ఎల్లప్పుడు అండగా నిలుస్తున్నది అని అభినందిస్తూ, "ఇలాంటి శ్రమాపరుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నేను తప్పకుండా హాజరవుతాను," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఇది గౌడ్ కుల సమైక్యతకు, యువతలో అస్తిత్వ బలాన్ని పెంపొందించడానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలిచే అవకాశం. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సంఘం కార్యక్రమాలు, శిక్షణలు, సాంస్కృతిక వేదికలు ఏర్పడతాయని ఆశించదగ్గది.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రేవంత్ రెడ్డి హామీలు నీటి మూటలేనా!

**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే లాబాన లంబాడీలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి**

**ఇప్పటికైనా ఎస్టీ జాబితాలో చేర్చాలి.. సింధూర ఆపరేషన్ లో పాల్గొన్న లాబాన యోధులు**







టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

సింధూర్ ఆపరేషన్‌లో పాల్గొన్న లాబానా యోధులు, బీర్మల్ తాండ, గొల్లడి తాండ, తిప్పరం తాండ, నేరల్ తాండ, బోర్గి తాండలకు చెందిన వీరులు రిజర్వేషన్ సాధనకై మరోసారి పోరాటానికి సిద్ధం కావాలని లాబానా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు. భారత దేశం, రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన తమ జాతి వీరులను స్మరించుకుంటూ, మొఘల్ సామ్రాజ్యం, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన తమ లాబానా, గోర్ బంజారా జాతుల త్యాగాలను ఆయన గుర్తు చేశారు. గుజరాత్‌లోని జబుయా జిల్లాలోని చిత్రాకుట్, చిత్తూరుగఢ్ రాజ్యాలను పరిపాలించిన తమ పూర్వీకులు హిందూత్వం, దేశం కోసం జరిగిన పోరాటాల్లో వేల మంది ప్రాణాలు కోల్పోయారని, అందుకే గుజరాత్, రాజస్థాన్ నుండి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లకు వలస వచ్చారని ఆయన వివరించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు హిందూత్వాన్ని, సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకుంటూ, గోమాత రక్షణ, వ్యవసాయంపై శ్రద్ధ చూపుతూ జీవనం గడిపినట్లు తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు, 1977 లో తమ లాబానా, లంబాడి, గోర్ బంజారా, లాభాని జాతులను (సుగాలి) జాతిలో భాగంగా ఎస్టీ జాబితాలో చేర్చారని గుర్తు చేశారు. అయితే, 1986లో లాబానా బంజారా జాతిని ఎస్టీ జాబితా నుండి తొలగించి, మతురా అనే పేరుతో ఒక చిన్న ప్రభుత్వ మెమో ద్వారా బీసీ–డి కేటగిరీ కిందకు మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు నాలుగు ప్రభుత్వాలు మారినా తమకు న్యాయం జరగలేదన్నారు.

### ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి, పోరాటానికి సన్నాహాలు

ఎల్లారెడ్డి సభలో అప్పటి పీసీసీ హోదాలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ జాతికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని, అయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా తమ జాతిని పట్టించుకోవడం లేదని తాన్ సింగ్ నాయక్ ఆరోపించారు. **"మరో నంగరా జాగో లాబానా"** అంటూ పోరాటానికి సిద్ధం కావాలని లాబానా సోదరులకు ఆయన పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు ఉండి ఉంటే తమ పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్, ఇతర గెజిటెడ్ ర్యాంకుల్లో ఉండేవారని, గత 30 సంవత్సరాలుగా తాము ఈ పోరాటం చేస్తూనే ఉన్నామని ఆయన గుర్తు చేశారు. ఈ నెలలోపల ప్రభుత్వం తమను పిలిచి తమ డిమాండ్‌ను పరిష్కరించాలని, లేనిచో ఆందోళనకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. లాబానా సమాజ్ తరపున తాన్‌సింగ్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# ముగిసిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్



### రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి గవర్నమెంటు విజయవంతంగా ముగిసింది. ఈ పోటీలు మోపాల్ లోని ఫిట్నెస్ క్లబ్ లో నిజామాబాద్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. వివిధ విభాగాల్లో ఈ క్రింది క్రీడాకారులు విజయం సాధించి త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారని అధ్యక్షకార్యదర్శులు కర్నాటి వాసు, కె. వి. కిరణ్ కుమార్ తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతలను ప్రకటించారు. విజేతల వివరాలు సింగిల్స్ విన్నర్ గాపి. ప్రణవ్ శ్రీకర్,రన్నర్ గా కే. మానవు, డబుల్స్ విన్నర్ గాకె. ప్రణయ్ / ఎం. రోహిత్, మహిళల సింగిల్ విన్నర్, ఏ. శ్రీవల్లి, డబుల్స్ విన్నర్, యస్. వీ. ఎస్. శ్రీవైష్ణవి / ఏ. శ్రీవల్లి. మిక్స్ డబుల్స్‌విన్నర్ గా దుర్కికర్ సాయిచరణ్ / జీ. కనిష్క, అండర్ 19 సింగిల్స్ విన్నర్ గా కే. మానవు, రన్నర్ గాయస్. విశ్వక్, డబుల్స్ విన్నర్ గా ఎం. విశ్వజిత్ / ఎస్. విశ్వక్. అండర్ 17 బాలుర విభాగంలో సింగిల్స్ విన్నర్ గా ఎం. విశ్వజిత్, రన్నర్ గా కె. కార్తికేయ, బాలుర విభాగం డబుల్స్ విన్నర్ గా ఎం. వాస్తవ్/వై. రూపాలు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎం. సాయి రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ కార్య నిర్వాహక కార్యదర్శి పీ. ప్రకాష్, ఉపాధ్యక్షులు గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

## రాందేవ్ ఆసుపత్రికి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా హరిత పురస్కారం..

**ఈ గౌరవం మాకు లభించినందుకు అందరికి ధన్యవాదాలు..**

**సీఈఓ డాక్టర్ ఎన్ యోబు**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి




ప్రకృతిని రక్షించే దిశగా అంకితభావంతో చేసిన కృషికి గుర్తింపుగా మా సంస్థ రాందేవ్ రావ్ ఆసుపత్రి కి ఈ సంవత్సరం యశోద హాస్పిటల్, హెల్ప్ ఆర్గనైజషన్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దోత్సవం సందర్భంగా మన ఆసుపత్రి కి హరిత పురస్కారం లభించిందని తెలియజేయడంలో మేము ఎంతో గర్విస్తున్నాము. కూకట్పల్లి లో రాందేవ్ ఆసుపత్రి ని కూకట్పల్లి ఊపిరితిత్తులు ( లంగ్స్ ఆఫ్ కూకట్ పల్లి) గా అభివర్ణించడం జరిగింది. ఈ పురస్కారం పచ్చదనం పరిరక్షణ గురించే కాకుండా సేఫ్ బయో మెడికల్ వాడకం, ఎస్ టి పి సోలార్ వాడకం గురించి కూడా పరిణలోకి తీసుకొని ఇవ్వడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాట్లు, ఆకుపచ్చ పరిసరాల ఏర్పాటులో మా సంస్థ చేసిన నిరంతర శ్రమకు ఈ పురస్కారం ఒక ప్రేరణగా నిలుస్తుంది. ఈ గౌరవం మాకు లభించినందుకు అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ మనఃపూర్వక కృతజ్ఞతలు. భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంగా పర్యావరణ హిత కార్యకలాపాలు కొనసాగిస్తామని, ఆసుపత్రి సీఈఓ డాక్టర్ ఎన్ యోబు తెలిపారు. రాందేవ్ రావ్ ఆసుపత్రి తరుపున ఈ అవార్డు ని సీఈఓ డాక్టర్ ఏ న్ యోబు, డాక్టర్ స్వాతి రెడ్డి స్వీకరించడం జరిగింది...

## నాగులవంచ చేరిన డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర

**ఘన స్వాగతం పలికిన సిపిఎం శ్రేణులు**




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

డ్రగ్స్, గుట్కా, గంజాయి, ఆన్ లైన్ గేమ్స్, బెట్టింగ్, మద్యపానం, వంటి దూరలవాట్లకు లోనై బాధ్యత మరచిన యువకులను చైతన్యం చేసేందుకు చెడు వ్యసనాలు వద్దు –పోరాటాలే ముద్దు అని మండే ఎండలను లెక్కచేయ్యకుండా సైకిల్ యాత్ర చేస్తున్న డి.వైఎఫ్ .ఐ.జిల్లా, మండల నాయకులను సిపిఎం నాగులవంచ 2వ శాఖ కార్యదర్శి రౌతు.అప్పారావు బస్టాండ్ వద్ద జరిగిన సభలో అభినందించారు. డి.వైఎఫ్ఐ సైకిల్ యాత్ర స్ఫూర్తి తో,డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్‌కు, మత ఉన్మాదానికి, వ్యతిరేకంగా పోరాడాలని యువత కు పిలుపునిచ్చారు. ఈ యాత్రకు సంఘీభావం తెలుపుతూసిపిఎం సీనియర్ నాయకులు. మునుకుంట్ల సుబ్బారావు , తన్నీరు పాపయ్య , రైతు సంఘం చింతకాని మండల కార్యదర్శి తోటకూరి వెంకటనరసయ్య ,మధిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి , నాగులవంచ 1వ శాఖ కార్యదర్శి కందరబోయిన కొండలరావు 2శాఖల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందుతుడు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు.. : వైరా సిఐ సాగర్

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

చింతకాని మండల పరిధిలోని గ్రామంలోని ఒక మైనర్ బాలికను వేధించిన కేసులో ఖమ్మం ఆర్బన్ మండలం, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన నిందుతుడు షేక్ ఇర్ఫాన్ పై చింతకాని పోలీస్ స్టేషన్ లో Cr.no.158/25,U/s.329(4),74,75,64 r/w.62 BNS, Sec.12 & 8 పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి,ఈరోజు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వైరా సిఐ సాగర్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పగడాల



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష,ఉపాధ్యక్షులు. నాగిలిగొండ గ్రామం లో వివాహ వేడుకలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గ్రామానికి చెందిన చింతకాని మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ ,రిసెప్షన్ కార్యక్రమంకి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిన్ని లక్ష్మయ్య, చాట్ల వెంకటీ వారు పాల్గొన్నారు.

## బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 ఆల్విన్ కాలనీ డివిజన్ శంషుగూడ లోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం మైనార్టీ, ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్య అతిథులుగా ముస్లిమ్ సోదరులతో కలిసి నమాజ్ ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

## త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ..

**కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా వద్ద ఉన్న ఈద్గా గ్రౌండ్లో ముస్లిం మైనార్టీ, ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్యఅతిధిగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ అన్నారు. కులమతాలకు అతీతంగా డివిజన్ లోని ప్రజలందరూ అన్ని పండుగలు కలిసిమెలసి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కేపీహెచ్‌బి ఈద్గాలో ఎమ్మెల్యే కృష్ణారావు ప్రత్యేక ప్రార్థనలు..

**బక్రీద్ పండుగ త్యాగానికి, నమ్మకానికి, భక్తికి ప్రతీక..కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కెపిహెచ్ బి ఈద్గాలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ త్యాగ నిరతని చాటే ఈదుల్.. ఆదా ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకున్నారని ఆ అల్లా దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
08-05-2025


# రాణించిన రాహుల్.. మెరిసిన కరుణ్, జురెల్



### భారత్-ఏ తొలి ఇన్నింగ్స్ 213/3

**నార్తంప్టన్ (ఇంగ్లాండ్) :** ఇంగ్లీశ్ గడ్డపై మంచి రికార్డున్న వికెట్ కీపర్, బ్యాటర్ కెఎల్ రాహుల్ ఇంగ్లాండ్ లయన్స్‌తో భారత్-ఏ రెండో అనధికార టెస్టులో కదం తొక్కాడు. అజేయ అర్ధ సెంచరీ సాధించిన కెఎల్ రాహుల్ భారత్‌ను భారీ స్కోరు దిశగా నడిపించాడు. టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ లయన్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (17, 26 బంతుల్లో 2 ఫోర్లు) క్రిస్ వోక్స్ ఓవర్లో ఎల్బీడబ్ల్యూగా నిష్క్రమించాడు. దీంతో 28 పరుగులకే భారత్-ఏ తొలి వికెట్ కోల్పోయింది. మరో ఓపెనర్ కెఎల్ రాహుల్ (93 నాటౌట్, 143 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధ సెంచరీతో మెరిశాడు. వర్షం, తడి అవుట్‌ఫీల్డ్‌తో ఆటకు అంతరాయం కలిగినా రాహుల్ ఏకాగ్రత కోల్పోలేదు. ఆరు ఫోర్లతో 102 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన రాహుల్.. సెంచరీ దిశగా సాగుతున్నాడు. తొలి మ్యాచ్‌లో మెరిసిన కరుణ్ నాయర్ (40, 71 బంతుల్లో 4 ఫోర్లు) ఆకట్టుకునే ఇన్నింగ్స్ నమోదు చేశాడు. కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ (11, 13 బంతుల్లో 2 ఫోర్లు) ఇన్నింగ్స్‌ను ధాటిగా మొదలెట్టినా.. వికెట్ నిలుపుకోలేదు. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (37 నాటౌట్, 60 బంతుల్లో 4 ఫోర్లు) నిలకడగా పరుగులు రాబట్టాడు. కెఎల్ రాహుల్, కరుణ్ నాయర్ నాల్గో వికెట్‌కు అజేయంగా 87 పరుగులు జోడించారు. తొలి రోజు ఆటలో టీ విరామ సమయానికి భారత్-ఏ 52 ఓవర్లలో 213/3 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ లయన్స్ బౌలర్లలో క్రిస్ వోక్స్ (3/30) మూడు వికెట్లతో విజృంభించాడు.

# ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్..

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా కారణంగా వాహనాల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దీంతో వాయు కాలుష్యం నుంచి నగరాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పెట్రోల్, డీజిల్ లేని 65 వేల కొత్త త్రీ వీలర్ ఆటో రిక్షాలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలో కొంతకాలంగా కొత్త ఆటో రిక్షాలకు పరిమితి ఉంది. అయితే కొత్త ఆటో రిక్షాలకు పరిమిట్లు ఇవ్వడానికి లేదు. దీంతో ఆ పరిమితిని సడలిస్తూ జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ లోపల పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 263 విడుదల చేసింది. హైదరాబాద్ నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభా, ఓఆర్ఆర్ లోపల ఏర్పడిన కొత్త లే అవుట్లు, అపార్ట్‌మెంట్ల ఫలితంగా పట్టణీకరణపై వివిధ సవాళ్లు తలెత్తాయి. ముఖ్యంగా నగరంలో జనాభా అపారమైన పెరుగుదల కారణంగా ఆటో రిక్షా పర్మిట్లకు డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వాహనాలకు సంబంధించిన ఆటోలకు రేటిరోఫిట్మెంట్ చేసి వాటి ఇంజిన్‌ను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ లాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఉన్న డీజిల్, పెట్రోల్ ఆటో రిక్షాల ట్రాన్స్‌ఫర్, డీజిల్, పెట్రోల్‌తో నడిచే కొత్త ఆటో రిక్షాలకు ఓఆర్ఆర్ పరిధిలో అనుమతించబడవు అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. మరో వైపు ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 10 వేల కొత్త ఎల్పీజీ, 10 వేల కొత్త సీఎన్జీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.




# ఎంపీకి వినతిపత్రం అందజేసిన గాడిపెల్లి శేఖర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని మహబూ బాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కు వినతిపత్రం అందజేసినట్లు టి యు డబ్ల్యూ జే హెచ్ 143 మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ గాడిపెల్లి శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల లకు ఇందిరమ్మ ఇండ్లు, రైల్వే పాస్ అందేలా చూడాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఎంపీ సానుకూలంగా స్పందించారని వర్కింగ్ జర్నలిస్టుల కు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# రాహుల్ వ్యాఖ్యలు ఆధారాలు లేని ఆరోపణలు : ఎన్నికల సంఘం




హైదరాబాద్: 2024లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికలపై ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం స్పందించింది. మహారాష్ట్ర ఓటర్ల జాబితాపై లేవనెత్తిన అంశాలు అవాస్తవాలు అని, ఆధారాలు లేని ఆరోపణలు చట్ట నియమాలకు విరుద్ధమని ఈసీ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. డిసెంబర్ 24, 2024న INCకి ఇచ్చిన సమాధానం లో ఈ వాస్తవాలన్నింటినీ ECI వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాం. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం "చట్టం పట్ల అగౌరవం, అప్రతిష్టపాలు చేసే ప్రయత్నాలు పూర్తిగా అసంబద్ధం" అని ECI పేర్కొంది. "ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టం పట్ల అగౌరవానికి సంకేతం మాత్రమే కాదు, వారి స్వంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధులకు అపఖ్యాతిని తెస్తుంది. ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరుత్సాహపరుస్తుంది. ఓటర్లు ఏదైనా ప్రతికూల తీర్పు ఇచ్చిన తర్వాత, ఎన్నికల కమిషన్ రాజీపడిందని చెప్పడం ద్వారా దానిని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నించడమేనని" ఈసీ పేర్కొంది. కాగా, 2024లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని మోసం చేయడానికి ఒక బ్లూప్రింట్, ఆ రాష్ట్ర ఎన్నికల మాదిరిగా బీహార్ లో కూడా రిగ్గింగ్ చేయడానికి వాళ్లు ప్రయత్నిస్తున్నారని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు సంబంధించిన ఆయన రాసిన న్యూస్ పేపర్ ఆర్టికల్ ను పోస్టు చేశారు. అందులో కీలక అంశాలను ఆయన లెవనెత్తారు. ఎన్నికలకు ముందే ఈసీ కమిషన్ లో సభ్యులను మార్చారని, అదే విధంగా సరైన పత్రలను లేని ఓటర్ల జాబితాలను విడుదల చేశారని రాసుకొచ్చారు. అదే విధంగా బీజేపీ పోటీ చేసే ప్రాంతాల్లో అనువ్యహంగా బోగస్ ఓట్లను సృష్టించారన్నారు. ఆ ఓట్లతో అధికారం చేపట్టిన నేతలు రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, ప్రజాసమస్యలను పెడచెవిన పెడుతున్నారని వివరించారు. ఆ తర్వాత ఓటింగ్ శాతంపై కూడా తేడాలొచ్చాయని ఆయన ఆరోపించారు. అదే తరహాలో బీహార్ ఎన్నికలు ఉండనున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ పేర్కొన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై తాజాగా ఎన్నికల సంఘం కౌంటర్ ఇచ్చింది

# చౌటుప్పల్‌లో బస్ డిపో ఏర్పాటు చేయాలి



ఎంఆర్‌పీఎస్ నేత బోయ లింగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్

చౌటుప్పల్‌లో బస్ డిపో ఏర్పాటు చేయాలని ఎంఆర్‌పీఎస్ నేత బోయ లింగస్వామి అన్నారు. చౌటుప్పల్ మండలంలో 1982లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటీ ఆర్టీసీ ఎండి అరేటి కోటయ్య బస్ డిపో నిర్మాణం కోసం స్థలం కేటాయించడం జరిగింది. కానీ ఎంతో మంది ఎమ్మెల్యేలు మంత్రులు గా వచ్చారు, వెళ్ళారు.. కానీ బస్ డిపోం మాత్ర ఏర్పాటు కాలేదు. ఈ ప్రభుత్వంలో ఈ మధ్యకాలం మోత్కరు బస్ డిపోను రాష్ట ప్రభుత్వం మంజూరు చేసింది కానీ చౌటుప్పల్ కు మంజురు కాలేదు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రులు చోరవ తీసుకొని బస్ డిపో మంజురు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతం ఇండస్టియల్ జోన్, అనేక ఇంజనీరింగ్ కాలేజీ లు ఏర్పాడాయిని దిని ద్వార విధ్యార్దులు సమాయనికి బస్ లు లేక అనేక ఇబ్బందిలుకు గురవుతున్నారని ప్రయివేటు వాహనాలను సంప్రదిస్తున్నారు. అలాగే వివిధ రాష్టలనుంచి( సుమారు ) 9 రాష్టాల నుంచి వచ్చినా వలస కూలిలు తీవ్ర ఇంబ్బందులు ఏద్కురుకుంటూన్నారు. ఇప్పటికైనా రాష్ట ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే చోరువ తీసుకొని బస్ డిపో ఎర్పటు చేయాలని కోరారు.

# మూడు రోజుల్లో ఏడుగురు హతం

### మృతుల్లో ఇద్దరు మహిళలు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం

### అగ్రనేతలను కోల్పోతున్న మావోయిస్టులు

### బీజాపూర్‌లోని నేషనల్ పార్కును జల్లెడ పడుతున్న భద్రతా దళాలు

### పాము కాటు, తేనెటీగల దాడితో పలువురు జవాన్లకు అస్వస్థత



చర్ల : చత్తీస్‌గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో జరుగుతున్న నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో భద్రత బ లగాలు విజయాన్ని సాధించాయి. తాజాగా ఐ దుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. గత మూడు రోజులుగా నిరంతరం జ రుగుతున్న ఆపరేషన్‌లో ఇప్పటివరకు ఏడుగురు నక్సలైట్లను బలగాలు మట్టుబెట్టాయి. వారిలో ఇద్దరు టాప్ కమాండర్లు ఉన్నారు. గత మూడు రోజుల్లో ఎదురుకాల్పుల్లో మరణించిన ఏడుగురి లో ఇద్దరిని గుర్తించగా మరో ఐదుగురి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నట్లు బీజాపూర్ జిల్లా ఎస్పి జితేంద్ర యాదవ్ తెలిపారు. ఎన్‌కౌంటర్ మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నా రు. ఎదురుకాల్పుల ఘటనపై బస్తర్ ఐజి సుందర్‌రాజ్ ఎప్పటికప్పుడు ఆరాతీస్తున్నారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన సుధాకర్‌పై రూ. కోటి, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆడేలు అలియాస్ భాస్కర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉంది. వీరిద్దరూ మొదటి రెండు రోజుల్లోనే మరణించారు. మూడవ రోజు శనివారం జరిగిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు మరో ఐదుగురు నక్సలైట్లను హతమార్చాయి. అయితే మరణించిన నక్సలైట్ల సంఖ్య దీని కంటే ఎక్కువగా ఉండవచ్చని అంచనా, ఈ సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. నేషనల్ పార్క్ ప్రాంతంలో శుక్రవారం రాత్రంతా కాల్పులు కొనసాగాయి. భద్రతా దళాల బృందాలు మొత్తం ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. అడవిలో దాక్కున్న నక్సలైట్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇప్పటివరకు జరిగిన ఆపరేషనల్‌లో ఆటోమెటిక్ రైఫిల్స్, పేలుడు పదార్థాలు, వైర్‌లెస్‌సెట్‌లు, బుల్లెట్ బెల్టులు, పెద్ద మొత్తంలో వివిధ పత్రాలను స్వాధీనం చేసుకున్నాయి.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
08-05-2025
8

# నిధుల సమీకరణకు

## ఖాళీ స్థలాలు, ప్లాట్ల బహిరంగ వేలానికి సర్వం సిద్ధం

**20వ తేదీ నాటికి నోటిఫికేషన్**

**నాలుగు ప్రాంతాల్లోని**

**ప్లాట్లు, స్థలాలు విక్రయించేందుకు**

**హౌసింగ్‌బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థల ఏర్పాట్లు**



హైదరాబాద్: అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థ లాలు, ఫ్లాట్లను బహిరంగ వేలం వేయాలని హౌ సింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శా ఖ కార్యదర్శి డా.జ్యోతిబుద్ధ ప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వి.పి.గౌతం లు సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణలపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపిం ది. ఈ నెల 20వ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు హౌసింగ్ బోర్డు కమిషనర్ వి.పి.గౌతం శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాలలోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తి అయిన, పాక్షికంగా పూర్తి అయిన అపార్ట్ మెంట్లు- ఫ్లాట్లతో పాటు, ఓ పెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోని నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాల ను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, అందుబాటులో ఉండే ధరలతో నిర్మించిన అపార్ట్మెంట్లు-ఫ్లాట్లను కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గౌతంవిజ్ఞప్తి చేశారు. ఈ విక్రయాలతో వచ్చిన ఆదాయంతో, ఒఆర్ఆర్ పరిసరాల్లోనూ, ఇతర జిల్లాల్లోనూ సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా హౌసింగ్ పథకాలను చే పట్టాలని భావిస్తున్నట్లు తెలిపారు. వీటిని బహిరం గ వేలం ద్వారా విక్రయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గాజుల రామారం, పోచా రం, ఖమ్మం పోలేపల్లి ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న టవర్లలో ఒక్కో దానిలో సుమారు 100 నుంచి 150 వరకు ఫ్లాట్లు ఉన్న టవర్‌ను యూనిట్‌గా ఏక మొత్తంగా విక్రయించనున్నారు. బిల్డర్లు, ఒక గ్రూప్ గా ఏర్పడి కొనుగోలు చేయాలనుకున్న వారితో పాటు, హౌసింగ్ కార్యక్రమాలు నిర్వహించే సంస్థలు, బహుళ అంతస్తుల భవనాల అవసరం ఉన్న సంస్థలు తీసుకునేందుకు వీలు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**వేలం వేసే వాటి వివరాలు..**

రాజీవ్ స్వగృహకు చెందిన వాటి వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా తొర్రూరులో 514, కుర్మల్ గూడలో 20, చందానగర్ లోని 3 ఒపెన్ ఫ్లాట్లు , బండ్లగూడలో 159 పూర్తి అయిన ఫ్లాట్లు, మేడ్చల్- మల్కాజ్ గిరి గాజులరామారంలోని 5 టవర్లలోని పూర్తి కాని కట్టడాలు, పోచారంలోని పూర్తయిన 601 ఫ్లాట్లు, అసంపూర్తిగా ఉన్న 6 టవర్లలోని వివిధ రకాల ఫ్లాట్లు, బహదూర్‌పల్లిలోని 69 ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. మహబూబ్ నగర్ జిల్లాలోని పోతులమడుగులో111, అమిస్తపూర్‌లోని 45 ఓపెన్ ప్లాట్లను విక్రయించడానికి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఆయన వివరించారు. ఖమ్మం జిల్లాలో పోలేపల్లిలో అసంపూర్తిగా ఉన్న 8 టవర్లతో పాటు, 3.38ఎకరాల ఖాళీ స్థలాన్ని కూడా బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నామని తెలిపారు. కాగా హౌసింగ్ బోర్డు స్థలాల వివరాలు ఇలా ఉన్నాయి. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ (కెపిహెచ్ బి)- 4వ ఫేజ్ లో ఖాళీగా ఉన్న ఏడు ఎకరాల 33 గుంటల విస్తీర్ణంలో ఖాళీ భూములను, అదే కాలనీలో ఉన్న రెండు ఓపెన్ ప్లాట్లను (4598 చదరపు గజాల విస్తీర్ణం, 2420 చదరపు గజాల స్తీర్ణం) ఈ- వేలం ద్వారా విక్రయింస్తున్నట్లు తెలిపారు. అలాగే నాంపల్లి లోని 1148 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ఖాళీ స్థలాన్ని, సంజీవరెడ్డి నగర్ లో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీహాల్‌కు చెందిన 2605 చదరపు గజాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. సంజీవరెడ్డి నగర్‌లోని కమ్యూనిటీహాల్ (సెల్లార్, స్టిల్ట్, జిం1) 22,285 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 37,070 చదరపు అడుగుల పార్కింగ్ స్థలంతో పూర్తి అయ్యే స్థితిలో ఉన్నదని, ఈ భూములను ఫంక్షన్ హాల్ నిర్వహణ కోసమే వేలం వేయనున్నట్లు స్పష్టం చేశారు.

# కాళేశ్వరానికి, సబ్ కమిటీకి సంబంధమే లేదు

**ప్రాజెక్టును కేబినెట్ ఆమోదించనేలేదు**

**పెండింగ్ ప్రాజెక్టులపైనే అప్పటి ప్రభుత్వం**

**మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది**

**అనవసరంగానన్ను వివాదాల్లోకి లాగుతున్నారు**

**కమిషన్‌కు సుమోటోగా వాస్తవాలు వివరిస్తా : మంత్రి తుమ్మల**



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు కు అప్పటి మంత్రివర్గం ఆమోదం లేదని మంత్రి తు మ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీ నికి మంత్రివర్గం ఆమోదం ఉన్నట్టు అప్పటి ఆర్థికశా ఖ మంత్రి, ప్రస్తుత ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వ రం కమిషన్‌కు చెప్పిన మాట పచ్చి అబద్ధమని తు మ్మల ఖండించారు. దీంతో ఈ అంశం రాజకీయవర్గాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. 'కాళేశ్వరం ప్రా జెక్టు మంజూరు అంశం ఎప్పుడూ కేబినెట్ ముందు కు రాలేదు క్యాబినెట్ అప్రూవల్ లభించలేదు..కాళేశ్వరం ప్రాజెక్టు కు సంబంధించి తాము సబ్ కమిటీ గా ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వలేదు.. కాళేశ్వరం డైరెక్ట్‌గా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో కార్యరూపం దాల్చింది. మూడేళ్ళ తర్వాత కేవలం సవరించిన అంచనాలు మాత్రమే క్యాబినెట్‌కు ముందుకు వచ్చాయి' అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మధ్యాహ్నం సచివాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాజీ ఆర్థిక మంత్రి, ప్రస్తుత మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ కాళేశ్వరం కమిషన్ ముందు తన పేరును ప్రస్తావించడంతో స్పందించినట్లు ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ రిపోర్టు ఇచ్చిందని, కేబినెట్ ఆమోదించిందంటూ ఈటల రాజేందర్ అబద్ధాలు మాట్లాడారని మంత్రి తుమ్మల తెలిపారు. ముందు మేడిగడ్డ మంజూరు జీవో వచ్చిందని, అది 2016 మార్చి ఒకటో తేదీన జీవో(నెం.231), ఆ తర్వాత పదిహేను రోజుల తర్వాత రీ ఇంజినీరింగ్ జీవో వచ్చిందని మంత్రి వివరించారు. అది 2016 మార్చి 15న సబ్ కమిటీ జీవో (నెం.655) అని, తాను అందులో సభ్యుడిగా ఉన్నానని, అయితే కేబినెట్ సబ్ కమిటీకి, మేడిగడ్డ మంజూరుకు సంబంధం లేదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల స్థితిగతుల మీదనే కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైందని, తనకు అబద్ధం ఆడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. మధ్యలో మిగిలిపోయిన నాలుగు ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసుకోవడానికి, వాటి స్థితిగతులు, ఆ ఇంజినీరింగ్ వర్క్ ఏరకంగా ముందుకు తీసుకువెళ్లాలనే దానిపై డిపార్ట్‌మెంట్‌ను సంప్రదించి మంత్రివర్గ ఉపసంఘం రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ఆ రిపోర్టు తనవద్ద ఉందని, అందులో కాళేశ్వరం బ్యారేజీలకు సంబంధించిన అంశాలు ఏవీ లేవని మంత్రి తుమ్మల వివరించారు.

**కాళేశ్వరానికి లెంకపెట్టడం తగదు :**

ప్రాణహిత, దేవాదుల, కాంతనపల్లి, తుపాకుల గూడెం, సమ్మక్క సారక్క ప్రాజెక్టుల మీద సబ్ కమిటీ వేసి వాటిల్లో మిగిలిపోయిన పనులు ఏవిధంగా చేస్తే బాగుంటుందని ఆ శాఖతో సంప్రదించి తాము రిపోర్టు ఇచ్చామన్నారు. దానికి, కాళేశ్వరానికి లంకెపెట్టి ఆనాడు తుమ్మల నాగేశ్వరరావు కూడా సంతకం పెట్టారని ఈటల రాజేందర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజకీయాలు వేరు%ౄ%రాష్ట్ర అభివృద్ధి వేరు అనే విషయాన్ని బిజెపి పార్టీ పెద్దలు గుర్తించాలని ఆయన హితవు పలికారు. తనకు ఉన్న చిన్నపాటి పరిజ్ఞానానికి రాష్ట్ర అభివృద్ధి కోసం సూచనలు చేశానని, అయితే జరగనిది జరిగినట్లుగా చెప్పి కాళేశ్వరం కమిషన్‌ను, ప్రజలను తప్పుదోవ పట్టించడం ఈటెల రాజేందర్‌కే చెల్లిందని దుయ్యబట్టారు.

**కమిషన్ రిపోర్టు తర్వాత వివరాలు వెల్లడిస్తా :**

కాళేశ్వరం కమిషన్ ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చాక తన వద్ద ఉన్న రికార్డులను వెల్లడిస్తానని మంత్రి తుమ్మల చెప్పారు. కేబినెట్ సబ్ కమిటీ రెఫరెన్స్, తాము ఇచ్చిన రిపోర్టు, ఇంకా అవసరమనుకుంటే తేదీలతో సహా, జీవోలతో సహా ఆనాటి ఆర్థిక శాఖ కార్యదర్శి ఏమి రాశారనే వివరాలు వెల్లడిస్తానని ఆయన వివరించారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల రాజేందర్ చెప్పినట్లు కాళేశ్వరం పై మంత్రివర్గ ఉపసంఘం అనేది సత్యదూరమని మరో మారు స్పష్టం చేశారు. దీనిపై క్షుణ్ణంగా ఆర్డర్లతో సహా, జీవోలతో సహా ఎవ్వరితోనైనా చర్చించేందుకు తాను సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

**సుమోటోగా కమిషన్‌కు నివేదిస్తా :**

అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఎలాంటి విధానాలు పాటించాలన్నదే క్యాబినెట్ సబ్ కమిటీ విధి అని, క్యాబినెట్ సబ్ కమిటీ రికమండేషన్లను తానే సుమోటోగా కాళేశ్వరం కమిషన్ కు పంపించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. జరిగిన విషయాలపై కాళేశ్వరం కమిషన్‌కు నాటి జీవోలు, పూర్తి సమాచారంతో తానే లెటర్ రాస్తానని చెప్పారు. సబ్ కమిటీకి, కాళేశ్వరానికి సంబంధం లేదని, కాళేశ్వరం క్యాబినెట్ కు రాలేదని, రాజేందర్ కమిషన్ ముందు అబద్ధం చెప్పారు కాబట్టి ఆయనకు అది తగదు అని చెప్పడమే తన ఉద్దేశ్యమన్నారు.

**మాటలతో మభ్యపెట్టజాలరు :**

ఈటల రాజేందర్ పొంతనలేని ప్రకటనలు ఇచ్చి ఇంకా ప్రజలను మభ్యపెట్టడం, రైతాంగానికి నష్టం చేసే కార్యక్రమాలను కొనసాగించడం విచారకరమని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. కేవలం ఏడాదిన్నర కాలంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయంగా బురద జల్లడానికి ఈటల రాజేందర్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇవి ఏవీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగినవి కావని, 'శాంక్షన్స్ మీరే ఇచ్చారు అప్పటికి క్యాబినెట్ అప్రూవల్ లేదు%ౄ% ఎస్టిమేషన్ రివైజ్డ్ మీరే చేశారు%ౄ%ఆ పథకం కూడా నిరుపయోగం అని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ( ఎన్‌డిఎస్‌ఏ) ఆనాడే చెప్పింది..' అని తుమ్మల వివరించారు.

**వాస్తవాలు కమిషన్ నిర్ధారిస్తుంది :**

గత ఐదేళ్ళ ప్రభుత్వంలో తాను లేనని, ఆనాడు జరిగిన నిత్య సత్యాలను ఏమార్చి ఇంకా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే ఎవ్వరికీ సాధ్యం కాదని, వాస్తవాలు ఏమిటో కమిషన్ నిర్ధారణ చేస్తుందన్నారు. కమిషన్ ఇచ్చే రిపోర్టు ప్రకారంగా ఆయా సంస్థలు చర్యలు తీసుకుంటాయని మంత్రి తుమ్మల తెలిపారు. ఇలాంటి తప్పుడు మాటలతో ఈటల రాజేందర్ ఇంకా ఎంతో కాలం ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు.

**ఆధారాలు ఇవ్వమనండి :**

కాళేశ్వరం అంశం కేబినెట్‌కు వచ్చినట్లుగా అప్రూవల్ ఉంటే ఈటల రాజేందర్ ను వాటిని ఇవ్వమనండి%ౄ%ఆయన రాసినట్లుగా ఆ ఫైళ్లలో ఉంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి తుమ్మల తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలోకి తాను వెళ్లదలచుకోలేదని, తాను ఉన్న కేబియెట్ సబ్ కమిటీకి సంబంధించి రాజేందర్ ఇచ్చిన ప్రకటనలో వాస్తవం లేదని చెప్పడమే తన ఉద్దేశ్యం అన్నారు. కమిషన్ ఈటల రాజేందర్‌ను అడిగింది కాళేశ్వరం ప్రాజెక్టు గురించి అయితే ఆయన ఇతర ప్రాజెక్టుల గురించి సంబంధం లేని విషయాలను కమిషన్‌కు చెబుతున్నారని అన్నారు. క్యాబినెట్ సబ్ కమిటి రికమెండేషన్స్ ఉన్నాయని, ప్రతి ప్యాకేజికి సంబంధించినవి ఉన్నాయని, అవన్నీ కాళేశ్వరం కమిషన్‌కు పంపిస్తానని జరగని వాటిని జరిగినట్లుగా ఈటల రాజేందర్ కమిషన్ ఎదుట చెప్పారని అన్నారు. ఈటల రాజేందర్ అలా ఎలా మాట్లాడారనేది, అలాంటి పరిస్థితి ఎందుకు వచ్చిందనేది తనకు అంతుబట్టడం లేదన్నారు. అదంతా అసంబద్ధం, అవాస్తవం అని తుమ్మల ఖండించారు.

# ఐదేళ్లలో ఎత్తిపోసింది 162 టిఎంసిలే

**అందులో 63 టిఎంసిలు మళ్లీ సముద్రంలోకి వదిలిపెట్టారు**

**మిగతా 99 టిఎంసిలతో 22లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో హరీశ్‌రావు చెప్పాలి**

**బిఆర్‌ఎస్ కమిషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరానికి తీరని నష్టం**

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజం**



హైదరాబాద్ : నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలు, కమిషన్ల కక్కుర్తితో తెలంగాణకు శాశ్వత నష్టం జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీష్‌రావు అవాస్తవిక ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై బిఆర్ఎస్ ప్రచారానికి అంశాలవారీగా కౌంటర్ ఇచ్చారు. ఐదేళ్ళలో మేడిగడ్డలో ఎత్తిపోసిన నీళ్లు 162 టిఎంసీలేనని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కాళేశ్వరం ప్రా జెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెప్పింది మీరేనని, ఆ బ్యారేజి నుంచి ఎత్తిపోసిన నీరే కాళేశ్వరం నీటిగా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నా రు. 2019లో బ్యారేజి నిర్మాణం పూర్తి అయ్యింది, 2019-20 సంవత్సరంలో 61 టిఎంసిలు, 2020-21 సంవత్సరంలో 31.82 టిఎంసిలు, 2021-22 సంవత్సరంలో 33 టిఎంసిలు, 2022-23 సంవత్సరంలో 25.97 టిఎంసిలు, 2023-24 సంవత్సరంలో 8.91 టిఎంసిల నీరు కలిపి 162 టిఎంసిలు మేడిగడ్డ నుంచి ఎత్తిపోశారని తెలిపా రు. ఇందులో మళ్ళీ వరదలు రాగానే స ముద్రంలోకి వదిలిని నీరు 63 టిఎంసిలు కాగా, ఐదేళ్ళలో 99 టిఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎలా ఇచ్చారో చెప్పాలని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు. 2022 జులైలో వరదలకు సిరిపురం(అన్నారం) పంప్‌హౌస్ నీట మునిగింది. అదే సంవత్సరం కన్నెపల్లి(మేడిగడ్డ) పంప్ హౌస్ బ్రెస్ట్ వాల్ కూలి పంప్‌హౌస్‌లోని మోటార్లన్నీ దెబ్బతిన్నాయని, ఆ సంవత్సరం 25 టిఎంసిలే నీటిని ఎత్తిపోశారని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజి కుంగిందని తెలిపారు.బ్యారేజీలు నీటి మళ్లింపు కోసమే కట్టేది. ఫరక్కా బ్యారేజి కట్టింది నీటి మళ్ళింపు కోసమే రాక్ (రాతి) పునాది వల్లే ఆ బ్యారేజి మనగడ సాగిస్తోందన్నారు. 1975లో ఫరక్కా బ్యారేజి కట్టినా ఇప్పటికీ చెక్కు చెదరలేదని, మేడిగడ్డ, అన్నారం, సుం దిళ్ల బ్యారేజిలు ప్రతిపాదించింది బిఆర్ఎస్ హ యాంలోనే, నిర్మాణం జరిగింది కూడా బిఆర్ఎస్ హాయంలోనే, మేడిగడ్డ కుంగింది కూడా బిఆర్ఎస్ హాయంలోనే అని గుర్తుచేశారు. ఫరక్కా బ్యారేజిని నీటి మళ్ళింపు కోసం కడితే కాళేశ్వరం బ్యారేజిలు కట్టింది నిధుల మళ్ళింపు కోసం అని, కెసిఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం బ్యారేజిలే ప్రత్యక్ష సాక్షం అని మంత్రి ఉత్తమ్ వివరించారు. తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజిని కడతామని మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని ఎనుగులతో ర్యాలీలు తీయలేదా..? బ్యారేజి కట్టకుండా ఎందుకు పక్కన పెట్టారు ? తుమ్మిడిహట్టి కడితే కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని, మీకు పైసలు రావనే ప్రధాన కారణ కాదా అని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లి దాకా నీటిని గ్రావిటీతో తరలించడానికి వంద కిలోమీటర్ల ఓపెన్ కెనాల్ నిర్మాణం జరిగింది. తుమ్మిడిహట్టి బ్యారేజి కడితే వంద కిలోమీటర్ల దాకా గ్రావిటీతో నీళ్లు వచ్చేది. మేడిగడ్డ వల్ల వంద కిలోమీటర్ల కిందికి వెళ్లి నీటిని ఎత్తిపోయడం, వరదలు రాగానే మళ్లీ నీటిని సముద్రంలోకి వదిలేదయం కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కాదు.. తిప్పి పోతల పథకం అని విమర్శించారు. ఐదేళ్లలో 162 టిఎంసి నీటిని ఎత్తిపోసి 62 టిఎంసిలను తిరిగి సముద్రంలోకి వదిలేయడానికి కట్టిన పథకం అని ఎద్దేవచేశారు.శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, లోయర్ మా నేరు, అప్పర్ మానేరు, సింగూరు రిజర్వాయర్లు మీ హాయంలోనే కట్టలేదు. ఆ ప్రాఎక్టులు కట్టింది కాంగ్రెస్ పార్టీ అని మంత్రి ఉత్తమ్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కింద రూ.6,156 కోట్లను వెచ్చించడం జరిగిందని, 2016 నాటికి రూ.11,679 కోట్లను వెచ్చించారని తెలిపారు. కాళేశ్వరం బ్యారేజి వైఫల్యానికి ప్రధాన కారకులు కెసిఆర్, హరీష్‌రావులేనని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి నాసిరకం పనులు చేపట్టి, ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకు ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాల్సిందిపోయి ఎదురుదాడిగి దిగడం అవివేకమన్నారు. మీ కమీషన్ల కక్కుర్తికి కాళేశ్వరం ప్రాజెక్టు బలయిందన్నారు.తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని ఏరోజు కూడా సిడబ్లూసి చెప్పలేదని, పైసల కక్కుర్తి కోసమే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చారని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజి ప్రాజెక్టు రూ.38వేల కోట్లతో పూర్తి అయితే ఇప్పటికే తమ్మిడిహట్టి నుంచి చేవెళ్ల దాకా 17 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు అందేదన్నారు. దాదాపు రూ.62వేల కోట్లు ఆదా అయ్యేవని, వాటితో పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా, ఎస్ఎల్‌బిసజి, డిండి, సీతారామ ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టు, ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ పూర్తి అయ్యేవన్నారు. బిఆర్ఎస్ తప్పుడు నిర్ణయాలు, కక్కుర్తి వల్ల తెలంగాణ రాష్ట్రానికి, రైతాంగానికి శాశ్వత నష్టం వాటిల్లిందని, ప్రజలపై ఏటా రూ.16వేల కోట్ల వడ్డీల భారం పడుతుందని, బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం అన్ని పంపులు నడిచినప్పుడు విద్యుత్ భారమే ఏడాదికి రూ.10వేల కోట్లు అయ్యేవని, అన్ని విధాలుగా మీ తప్పుడు నిర్ణయాలకు తెలంగాణపై ఆర్థిక భారం శాశ్వతంగా నిలిచిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# మద్యం మత్తులో మహిళా ఎస్ఐపై దాడి

మద్యం మత్తులో విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐపై దాడి చేసిన ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి కల్లూరులో చోటుచేసుకుంది. తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావు అలియాస్ రాముతోపాటు కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులో కల్లూరు ఎన్ఎస్‌పి క్రాస్ రోడ్డులోని చౌదరి హోటల్ వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని హోటల్ యజమాని మాగంటి బోసుబాబు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురిచేస్తానని, హోటల్ నడవనివ్వబోనని గొడవలో సాక్షులుగా ఉన్న హోటల్ సిబ్బందిని, తనను బెదిరించాడని పేర్కొన్నారు. అంతేకాకుండా హోటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని న్యూసెన్స్ చేస్తున్నాడనే సమాచారంతో ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసి, విచారణ నిమిత్తం ఘటనా స్థలానికి మహిళా ఎస్ఐ హరిత తన సిబ్బందితో హోటల్ వద్దకు వెళ్లారు. ఆమె ఎదురుగానే రాయల రామారావు అలియాస్ రాముతో పాటు అతని అనుచరులు గొడవకు దిగారు. వారిని అక్కడి నుండి పంపించే క్రమంలో రాయల రామారావు, అతని అనుచరులు పోలీసుల విధులకు ఆటంకం కల్పిస్తూ దౌర్జన్యంగా దాడి చేసి బెదిరింపులకు దిగారు. ఒకదశలో రాయల రామారావు మహిళా ఎస్ఐ పట్ల అనుచితంగా వ్యవహ రించాడు. ఈ ఘటనకు సంబంధించి మొత్తం పది మందిపై కేసు నమోదు కాగా ప్రధాన నిందితుడు రాయల రామారావుతో పాటు మొత్తం ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, గతంలో రాయల రామారావుపై తల్లాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999